తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
14 డిసెంబర్ 2025
పేజీలు : 08
Follow :







# అరాచకాల పర్వం..
# ఎవరు చేసిన పాపం!

## అరాచకాల చుట్టూ తిరుగుతున్న షాద్ నగర్ రాజకీయం

- ఎమ్మెల్సీ.. మాజీ ఎమ్మెల్యే.. వయా తాజా ఎమ్మెల్యే..!
- ఎవరు ఎవరితో కుమ్మక్కైయ్యారు
- ఏమిటి ఈ రంగస్థలం...!
- వీళ్లు గెలిచేది కేసులు పెట్టి అరాచకాలు చేసేందుకా..!
- ప్రజల సంక్షేమం కోసమా...

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :**

భూమి సూర్యుని చుట్టూ తిరుగుతున్నట్టు షాద్ నగర్ రాజకీయం అరాచకాల చుట్టూ భూకబ్జాల చుట్టూ తిరుగుతుంది బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ప్రస్తుత తాజా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసలు వీరిలో ఎవరు ఎవరితో కుమ్మక్కైయారు అరాచకాలు ఎవరు చేశారు కడుపు చీల్చుకుంటే కాళ్ళ మీద పడ్డట్టు ఒకరిపై మరొకరు విమర్శనస్త్రాలతో ఇంట్లో ఉన్న పంచాయితీ చౌరస్తాలో పడ్డట్టయింది దీంతో మీరు అంటే మీరు అరాచకాలు చేశారు మీరంటే మీరు భూకబ్జాలు చేశారని మీడియా సాక్షిగా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్న దుస్థితి నెలకొంది..

గత కొన్ని రోజులుగా నివురు గప్పిన నిప్పులా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ వర్గం మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి ఒకరిపై మరొకరు బిఆర్ఎస్ అధిష్టానం దృష్టికి సైతం ఫిర్యాదులు వెళ్లినట్టు సమాచారం అయితే ఇదే క్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదలైన రగడ ఈ ముగ్గురు నేతలతో రాజకీయ రంగస్థలం అట్టుడుకుతుంది కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తనకు సంబంధించిన ఓ వ్యక్తిని సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దింపారు అక్కడికి తన అనుచరులు ప్రచారానికి వెళ్లడంతో అప్పటికే అక్కడ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కూడా తనకు సంబంధించిన మరో వ్యక్తిని బరిలోకి దింపారు ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఓ వ్యక్తిని బరిలోకి దించింది ఇదే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అనుచరులు ప్రచారానికి వెళ్లడంతో దాడి చేశారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియా సాక్షిగా పేర్కొన్నారు కానీ అంజయ్య యాదవ్ వర్గం మాత్రం గ్రామంలో డబ్బులు మద్యం పంచేందుకు వచ్చారని అక్కడ కార్యకర్తలు రెండు వర్గాలు ఘర్షణ పడ్డారన్నారు అయితే ఇదే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాత్రం మీడియా సాక్షిగా అంజయ్య యాదవ్‌తో పాటు ఆయన కుమారులపై గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అంజయ్య యాదవ్ కుమారులు మాత్రం అరాచకాలు చేశారని అదే అరాచకాలను ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్నారని పోలీసులతో తమ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ ప్రభుత్వం వచ్చాక వీరందరి సంగతి చూస్తామని కూడా వార్నింగ్ ఇచ్చారు దీనిపై స్పందించిన కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి పై నువ్వు మనిషివా వీధి రౌడీవా అంటూ ప్రెస్ మీట్ పెట్టి నీఅరాచకాలు భూకబ్జాలు ప్రజలకు తెలుసని కౌంటర్ ఇచ్చారు ఇలా ఒకరిపై మరొకరు విమర్శనస్త్రాలతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వయా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రస్తుత తాజా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చుట్టూ షాద్ నగర్ రాజకీయం తిరుగుతుంది ప్రజలు ఏ రాజకీయ పార్టీనైనా ఏ వ్యక్తినైనా గెలిపించేది ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు ప్రజల అభివృద్ధి కోసం నాయకులను గెలిపిస్తారు కానీ ఇక్కడ సంక్షేమం ప్రజల అభివృద్ధి అనే మాట ప్రక్కకు పోయి అరాచకాలు భూకబ్జాలు పోలీస్ కేసుల పర్వం కొనసాగుతుందనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ఈ అరాచకాలకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుతున్నారు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు.





మెయిన్‌లో



## కార్పొరేటర్ ఉప్పలపాటి ఆధ్వర్యంలో
## కేశవరావుకు జన్మదిన శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నేతృత్వంలో ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జూబ్లీహిల్స్ పరిధిలోని కేశవరావు నివాసానికి నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి తదితరులతో కలిసి తరలివెళ్లిన శ్రీకాంత్ కేశవరావుకు శాలువను కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, రాష్ట్రం సాధిస్తున్న పురోగతి వెనకాల ప్రభుత్వ సలహా దారుగా కేశవరావు కృషి ఎంతో ఉందని ఈ సందరరేగా శ్రీకాంత్ గుర్తు చేశారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

**కేశంపేట, (జనం సాక్షి ) :** సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన కేశంపేట మండల సర్పంచులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తొమ్మిది రేకుల సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి, నిర్దవెల్లి సర్పంచ్ సి. భాస్కర్‌గౌడ్, మంగళి గూడ సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి, బోదునంపల్లి సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన అవకాశా న్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సర్పంచులకు సూచించారు. ఆయా గ్రామాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

### మాదాపూర్ చందా నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో
## కలుషిత ఆహారం

- తీవ్ర అస్వస్థతకు గురైన 46 మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు సైతం సమాచారం ఇవ్వని వైనం!
- సిబ్బంది నిర్వాహమే కారణముంటున్న భాజాపా నేత రామకృష్ణ యాదవ్



మిగిలిన మెయిన్‌లో



# చౌలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### చౌలపల్లి సర్పంచ్, వార్డ్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

**కేశంపేట, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** చౌలపల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్పంచి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ వజ్రమ్మ, వార్డు సభ్యులతో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వారిని సన్మానించి అభినందించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన ద ృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామ అభివ ృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే సర్పంచ్ వజ్రమ్మకు హామీ ఇచ్చారు.

# తెలుగు సంప్రదాయ రుచులకు సంప్రీతి తెలుగు కిచెన్

## ఆంధ్ర-తెలంగాణ-రాయలసీమ రుచుల సమ్మేళనం

## సంప్రీతి.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ డా. ఏఎస్ రావునగర్‌లోని రాధిక బస్‌స్టాప్ సమీపంలో, అణుపురం ఎస్ఎస్ హైట్స్ లో ఏర్పాటు చేసిన 'సంప్రీతి తెలుగు కిచెన్' ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో ఈ రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. తెలుగు సంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో వ్యాపారవేత్త మౌనికా సింగం 'సంప్రీతి తెలుగు కిచెన్'ను ప్రారంభించారు. "తెలుగు సంప్రదాయ రుచుల సంబరం" అనే నినాదంతో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వంటకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. రాయలసీమ కారం, ఆంధ్ర వంటకాల పులుపు, తెలంగాణ గ్రామీణ రుచుల సమ్మేళనంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ వంట విధానాలు, స్థానిక పదార్థాలు, ప్రత్యేక మసాలాల వినియోగంతో వంటకాలు తయారు చేస్తున్నామని మౌనికా సింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సింగం సత్తయ్య, సింగం సాయి చరణ్, మాజీ ఎమ్మెల్యే లు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, వివిధ పార్టీ నాయకులు, మర్రి మోహన్ రెడ్డి, కనుకుల రజినీకాంత్ రెడ్డి, సంధ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు జన్మదిన సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. **(కాప్రా - జనంసాక్షి)**

# ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన సట్లపల్లి కిష్టమ్మ అనారోగ్యంతో మ ృతి చెందింది. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొన్న మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి నవీన్ ద్వారా మ ృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని విశాల అన్నారు.

# ఐహెచ్ఎం హైదరాబాద్‌లో క్రిస్మస్ శోభ



**హైదరాబాద్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) హైదరాబాద్ డీడీ కాలనీ క్యాంపస్‌లో ఆనందోత్సాహాల నడుమ క్రిస్మస్ గాలా లంచ్ నిర్వహించింది. ఈ వేడుకలో ఐహెచ్ఎం హైదరాబాద్‌కు చెందిన వర్ధమాన చెఫ్‌లు తమ కుకింగ్ ప్రతిభను ప్రదర్శించారు. రోస్ట్ టర్కీ, స్టోలెన్ వంటి సంప్రదాయ క్రిస్మస్ వంటకాలతో పాటు హమ్మస్ మెజ్జే, షెపర్డ్స్ పై, విస్త ృతమైన క్రిస్మస్ డెజర్ట్స్‌ను అతిథుల ముందుకు తీసుకు వచ్చారు. ఈ ఉత్సవం హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటాలిటీ నిపుణులతో మమేకమయ్యే అరుదైన అవకాశాన్ని ఆశావహ చెఫ్‌లకు కల్పించింది. ఈ సందరరేగా చేసిన పూల అలంకరణ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించు కుంది. క్రిస్మస్ ఆనందాన్ని మరింత పెంచుతూ పాస్టర్ గౌరవ్ నేత ృత్వంలో టీనేజర్లతో కూడిన ఇన్‌హౌస్ బ్యాండ్ 'ఫ్లూట్' మధురమైన క్రిస్మస్ కీర్తనలను ఆలపించింది. ఈ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. 50 ఏళ్లకు పైగా గొప్ప చరిత్ర కలిగిన ఈ సంస్థ ప్రముఖ హోటల్ చైన్‌ల ద్వారా దేశంలోని ఉత్తమ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఒకటిగా ఎప్పటికప్పుడు గుర్తింపు పొందుతూ ఉంది. ఈ ఉత్సవాల కొనసాగింపులో భాగంగా ఐహెచ్ఎం హైదరాబాద్ నూతన ఉత్సాహం, శక్తితో న్యూ ఇయర్ 2026ను స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన మూడు సంవత్సరాల బీఎస్సీ ఇన్ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ప్రవేశాలు ఎన్‌సీహెచ్ఎం జేఈఈ 2026 ద్వారా జరుగుతాయి. ఈ పరీక్ష ఏప్రిల్ 2026 రెండో వారంలో నిర్వహించనున్నారు. పూర్తి వివరాల కోసం www.ihmhyd.org వెబ్‌సైట్‌ను సందర్శించండి.

ఈ కార్యక్రమంలో అతిథులుగా ఐటీసీ కోహినూర్ ఎల్ అండ్ డీ మేనేజర్ ఆల్బర్ట్ మైఖేల్, ఐటీసీ కాకతీయ ఎల్ అండ్ డీ మేనేజర్ ఆర్నాల్డ్ లోబో, హిల్టన్ హైదరాబాద్ హెచ్ఆర్ డైరెక్టర్ హిల్టన్ సోనియా, హైదరాబాద్ మారియట్ శిక్షణ మేనేజర్ సురోజిత్ బోడక్, హైదరాబాద్ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ శుభమ్ పాండే, హైదరాబాద్ హబ్ తాజ్ హోటల్స్ ఎల్ అండ్ డీ అసిస్టెంట్ మేనేజర్ ధనలక్ష్మి, హైదరాబాద్ షెరాటన్ శిక్షణ మేనేజర్ శిరీష, హైదరాబాద్ షెరాటన్ సీనియర్ సేల్స్ మేనేజర్ చంద్రిక, హైదరాబాద్ పూర్వ విద్యార్థి ఐహెచ్ఎం-హైదరాబాద్ దుర్గం రుత్విక్, తాజ్ గ్రూప్ ఎల్ అండ్ డీ హైదరాబాద్ హబ్ ఆకాంక్ష వర్మ పాండే, తాజ్ ఫలక్‌నుమా హెచ్ ఆర్ మేనేజర్ ఆర్తి మొహంతి, పూర్వ విద్యార్థి ఐహెచ్ఎం - హైదరాబాద్‌బీ సనిత్ అమిలినేని, ఐహెచ్ఎంహెచ్ ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్, ఐహెచ్ఎంహెచ్ విభాగాధిపతి రచనా అగాషే, భారత ప్రభుత్వ పౌర విమానయాన, పర్యాటక మంత్రిత్వ శాఖ (అంతర్గత ఆడిట్ వింగ్) నుంచి ఆడిటర్లు పాల్గొన్నారు.

# జనవరి 10న హైదరాబాద్‌లో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం-25




**ఖైరతాబాద్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం తమ మూడవ ఎడిషన్‌తో హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రోత్సవం జనవరి10,11 తేదీలలో హైదరాబాద్ లో జరుగనుంది. ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణ మధ్య సాంస్క ృతిక సమ్మేళనంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా ఇది నిలవనుంది. తెలంగాణ గవర్నర్ కార్యాలయం మరియు తెలంగాణ సాంస్క ృతిక శాఖ సహకారంతో నిర్వహించబడుతున్న ఈ చిత్రో త్సవం, ఈశాన్య రాష్ట్రాలతో కళాత్మక, సాంస్క ృ తిక సంబంధాలను పెంపొందించుకోవడంలో రా ష్ట్రానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తుందని నిరి 9 ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు.ఈ సంవత్సరం ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో 176 చిత్రాలు తమ ఎంట్రీలు పంపిం చాయని, వీటిలో 40 ఫీచర్ ఫిల్మ్‌లు, 65 షార్ట్ ఫిల్మ్‌లు, 56 లఘు చిత్రాలు, 15 డాక్యుమెంటరీలు ఉన్నాయన్నారు. జాతీయ మరియు ప్రపంచ చల నచిత్ర రంగంలో ఈ చిత్రోత్సవానికి పెరుగుతున్న ఆదరణను చాటి చెబుతోందని, ఎంపికైన చిత్రాల నుండి టాప్ 19 చిత్రాలు హైదరాబాద్‌లో జరిగే చివరి రౌండ్‌లో ప్రదర్శించ బడతాయన్నారు.వీటి లో ఫీచర్ ఫిల్మ్ 6, షార్ట్ ఫిల్మ్ 5, లఘు చిత్రం 5, డాక్యుమెంటరీ 3 ఉన్నాయి. ఆల్ అస్సాం సినీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, 'గముస' అనే స్వ ఛ్ఛంద సంస్థ ఈ కార్యక్రమ నిర్వహణలో నిరి9కి సహకరిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం, అ స్సాం ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తు న్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కేవలం ఒక ఫెస్టివల్ మాత్రమే కాదు. ఇది కథలు, సంస్క ృతు లు, అనుబంధాల ఉద్యమం అన్నారు. హైదరాబా ద్‌లో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అనేది సిని మా ద్వారా భారతదేశపు ఈశాన్య ప్రాంతాన్ని మరి యు తెలంగాణను దగ్గర చేయడానికి మా నిబద్ధ తను ప్రతిబింబిస్తుందని చెప్పారు.

# ఈఎస్ సీఐని సందర్శించిన ఐఎఎస్ అధికారిణి దేవసేన



**ఖైరతాబాద్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ సీఐ), హైదరాబాద్ శిక్షణ, కన్సల్టింగ్, పరిశోధన కార్యకలాపాలపై సమీక్ష కోసం ఈఎస్ సీఐని ఐఏ ఎస్ అధికారిణి ఏ.దేవసేన సందర్శించారు. ఇంజనీ రింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ సీఐ), ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) యొ క్క ప్రముఖ విభాగం ఆహ్వానం మేరకు ఆమె హాజ రయ్యారు. ఈ సందర్శన ప్రధాన ఉద్దేశ్యం ఈఎస్ సీఐలో జరుగుతున్న విస్త ృత శ్రేణి శిక్షణ, కన్సల్టింగ్, పరిశోధన కార్యక్రమాలు, వాటి అమలు విధానంపై సమగ్ర అవగాహన పొందడం. ఈ సందర్శన సంద రరేగా ఈఎస్ సీఐని డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు, ఎఫ్ఐఈ, ఈఎస్ సీఐ చేపడుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, జాతీయ స్థాయి సామర్థ్య వ ృద్ధి చర్యలు, ప్రొఫెషనల్ నైపుణ్యాభివ ృద్ధి కార్య క్రమాలు, పరిశోధన ఆధారిత కన్సల్టింగ్ సేవలపై విపులమైన ప్రెజెంటేషన్‌ను అందించారు. అనంత రం దేవసేనకు ఈఎస్ సీఐ క్యాంపస్‌లోని అధునా తన ప్రయోగశాలలు, ఆధునిక శిక్షణా హాల్స్, ప్రత్యే క కేంద్రాలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ తదితర అ త్యాధునిక వసతులను పరిచయం చేస్తూ క్యాంప స్ పర్యటనను నిర్వహించారు. ఈఎస్ సీఐ అంది స్తున్న సౌకర్యాల నాణ్యత, విస్త ృతి, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ పట్ల ఉన్న నిబద్ధతను ఆమె ప్రశంసిం చారు. ఈఎస్ సీఐ నాయకత్వంతో జరిగిన చర్చ లో తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్ పాలిటెక్ని క్ విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఈఎస్ సీఐ యొక్క ఆధునిక శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక నైపుణ్యాభివ ృద్ధి అవకాశాలను పొందే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలని దేవసేన సూచించారు.

ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు, అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్ విభాగా ల ముఖ్య అధికారులు పాల్గొని, విభాగాల కార్యక లాపాలు, కొనసాగుతున్న కార్యక్రమాలపై వివరా లు అందించారు. సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల నిర్మాణంలో ప్రభుత్వం, పరిశ్రమ, అకాడమియా రంగాలకు ఈఎస్ సీఐ అందిస్తున్న విశిష్ట సేవలను దేవసేన అభినందిస్తూ, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిని మరింత బలోపేతం చేసే దిశగా పరస్పర సహకారాన్ని విస్తరించాలని ప్రోత్సహించారు.

జనంసాక్షి

## వార్డ్ మెంబరు అభ్యర్థి ఏకగ్రీవం

# భర్త ప్రాణం తీసింది!

- మక్తతాండలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి
- కుటుంబ సభ్యులపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు
- హతుడి ముఖం తల మర్మంగాలపై తీవ్ర గాయాలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మోమిన్ పేట పోలీసులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):** వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంబరం వాళ్ళ ఇంట్లో ఎంతో కాలం నిలవలేదు. భార్య భర్తల మధ్య మనస్పర్థలు తీవ్రస్థాయికి చేరి భర్తను హత్య చేసిన వార్డు సభ్యురాలి ఉదంతమిది. మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్త తాండలో జరిగింది. పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మక్త తాండ గ్రామ వార్డు సభ్యురాలుగా మెగావత్ మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సంతోషం వారి ఇంట్లో ఎంతోసేపు లేదు. మెగావత్ మంజుల ఆమె భర్త రవి నాయక్ మధ్య తీవ్ర మనస్పర్థలు వచ్చాయి. వారిద్దరి మధ్య కుటుంబ కలహాలు పెరిగాయి. దీంతో శుక్రవారం రాత్రి వారి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో వార్డు సభ్యురాలుగా ఏకగ్రీవమైన మంజుల రవి నాయక్ పై దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. రోకలి కర్రతో రవి నాయక్ పై దాడి చేసి ముఖంపై తలపై మర్మంగాలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై మోమిన్ పేట పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించి అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఆసుపత్రికి తరలించారు. రవి నాయక్ తరచు బెట్టింగులు ఆడడం మద్యానికి బానిసై తరచు భార్యతో గొడవ చేయడంతో వారి మధ్య విభేదాలు వచ్చినట్లు గ్రామస్తులు తెలియజేశారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించారు. ఇంకా దర్యాప్తు జరుగుతుంది.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 162వ అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధిలో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం 162వ అన్నదాన కార్యక్రమాన్ని గంగారంలోని ఫౌండేషన్ కార్యాలయంవద్ద ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 2 వేల 5 వందలమంది పాల్గొని అన్న వితరణను స్వీకరించారు. ఇందులో భాగంగా హెూప్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అభిమాని స్వయంగా గీసిన చిత్రపటాన్ని హెూప్ సభ్యురాలు అపర్ణకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అన్నార్తులు మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉందని, ప్రతి శనివారం కచ్చితంగా తమకు ఓ పూట పట్టణం లభిస్తుందన్న భరోసా గత 161 వారాలుగా లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆకలితో అన్నదాన కార్యక్రమానికి ఎంతమంది వచ్చినా కాదనకుండా అన్నవితరాలను చేపడుతున్న హెూప్ ఫౌండేషన్



ప్రతినిధులు, చైర్మన్ కొండా విజయ్ కుమార్ అందరి ఆశీస్సులతో ఇలాంటి అన్నదాన కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు వారు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర సమస్యలపై జోనల్ కమిషనర్‌తో చర్చ



**అల్వాల్,డిసెంబర్ 13(జనంసాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో నెలకొన్న పలు పౌర సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జేతేందర్‌నాథ్ కుకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిపైనా విస్తృతంగా చర్చించారు. సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తగిన అనుమతులు, నిధుల మంజూరును త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు

## న్వెల్లి గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నిక ఏకగ్రీవం.

**చేవెళ్ల, డిసెంబరు 13 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని చన్వల్లి సర్పంచ్ స్థానం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం పది వార్డులు ఉండగా అందులో 9 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 8వ వార్డు జనరల్ రిజర్వ్ కేటాయించారు. జనరల్ స్థానంలో ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. అందులో భాగంగా ఓసి అభ్యర్థి పట్లోళ్ల దీపక్ రెడ్డి, ఎస్సి అభ్యర్థి బ్యాగరి సుధాకర్ బరిలో ఉన్నారు. ఇరువురు అభ్యర్థుల ఓరహెూరిగా తలపడనున్నారు. ఈ వార్డు స్థానానికి నేడు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అధికారుల ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

### చక్రంపల్లి బిఆర్ఎస్ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి తెలుగు శ్రీనివాస్

**మోమిన్ పేటఆగస్టు 13 ( జనం సాక్షి)**



ప్రభుత్వ అధికారుల ప్రజాప్రతినిధులు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి చక్రం పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ బలపర్చిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి తెలుగు శ్రీనివాస్ పేర్కొన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామ పెద్దలు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన తెలిపారు కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు చక్రం పల్లి గ్రామంలో వాడ వాడలలో సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు పాఠశాల అదండపు గదులు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణము వృద్ధులు వికలాంగుల వితంతువుల పెన్షన్లు ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె సూచించారు

## ఒక్క ఛాన్స్ ఇస్తే మోత్కూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

### భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పొరల అనంతయ్య



పరిగి : దోమ మండలం మోత్కూర్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన పొరల అనంతయ్య ప్రచారంలో గెలుపే లక్ష్యంగా పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి అనంతయ్య మాట్లాడుతూ గ్రామానికి కావలసిన నిధులు సమకూర్చుకొని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి చెత్త సేకరణ, ఉచిత రేషన్ బియ్యం, స్మశాన వాటిక, ఉచిత ఉజ్వల గ్యాస్ కలెక్షన్, పల్లె ప్రకృతి వనాలు, అందుతున్నాయి. వీటికి తోడుగా గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. గ్రామ ప్రజలంతా ఏక తాటిగా ఏర్పడి ఒక్క అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. స్వీయ సంపాదన నా లక్ష్యం కాదు గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి

- అమీర్ పేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- అమీర్ పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వర్కల లత యాదగిరి గౌడ్



**మహేశ్వరం,డిసెంబర్13( జనం సాక్షి):** అమీర్ పేట్ గ్రామ ప్రజలందరూ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వర్కల లత యాదగిరి గౌడ్ కు అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి వర్కల లత యాదగిరి గౌడ్ అన్నారు.శనివారం అమీర్ పేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వర్కల లత యాదగిరి గౌడ్ మాట్లాడుతూ…అమీర్ పేట్ గ్రామ సమగ్ర అభివృద్దే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తానన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం చేస్తానన్నారు.అమీర్ పేట్ గ్రామ ఓటర్లందరూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నా స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: మెండు అనిల్ కుమార్




**శామీర్ పేట్ డిసెంబర్ 13( జనంసాక్షి )** కష్టార్జితంతో కొన్న స్థలంను భూ కబ్జా దారుడు వెంకట్ రెడ్డి శిక్షించి న్యాయం చెయ్యాలని మీడియా సమావేశంలో బాధితుడు అనిల్ కుమార్ అన్నారు. తుంకుంటలో 133 చదరపు గజాల స్థలం 2018లో కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్నారు. 2019 లో ఒక గది నిర్మించుకొని ఇంటి నెంబర్, టాక్స్ లు, విద్యుత్ మీటర్ తీసుకున్నానని , ఉద్యోగ రీత్య వైజాగ్ లో ఉండి మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ కు ఇల్లును భద్రంగా చూడమని చెప్పితే ఆ ఇంటిలో ఒక ఆడ మనిషిని కాపలాగ పెట్టాడన్నారు . కిరాయి మనిషి పని మీద ఊరికి నెల రోజులు వెళ్లి వచ్చేవరకు భూకబ్జా దారుడు వెంకట్ రెడ్డి 2023లో ఇల్లును దొంగ నోటరీ దస్తావేజుతో ఇంటి నెంబర్ తీసుకొని కబ్జా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.నాకు సపోర్ట్ గా ఉన్న మాజీ సర్పంచ్ నాగేష్, నాపై పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసు వేషడన్నారు. నేను కూడ దొంగ డాక్యుమెంట్స్ తీసుకున్న వారి పై చర్యలు తీసు కోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకపోవడంతో కోర్టుకు వెళ్లి నోటీసులు పంపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్, పోలీసులు దొంగ నోటరీ సర్టిఫికెట్లు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు మాజీ సర్పంచ్ నాగేష్‌లు పాల్గొన్నారు.

## గతంలో ఎంపీటీసీలుగా పనిచేసి నేడు సర్పంచులుగా గెలిచిన సుదర్శన్ రెడ్డి, రవినాయక్

**బొంరాస్ పేట,డిసెంబర్ 13 (జనం సాక్షి):** మండల పరిధిలోని బురాన్ పూర్ గ్రామ నూతన సర్పంచ్ గా సుదర్శన్ రెడ్డి సమీప ప్రత్యర్థి భీమయ్య గౌడ్ పై 119 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలుపొంది పనిచేశారు. అదేవిధంగా మండల పరిధిలోని మేడిచెట్టుతండా నూతన సర్పంచిగా ఎన్నికైన రవి నాయక్ తన సమీప ప్రత్యర్థి శంకర్ పై 8 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈయన టిడిపి తరఫున 2014లో పోటీ చేసి ఏర్పుమళ్ళ ఎంపీటీసీగా గెలుపొందారు.




## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి**



**మోమిన్ పేట డిసెంబర్ 13 ( జనం సాక్షి) :** మోమిన్ పేట మర్పల్లి బంట్వారం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పకడ్బందీగా అమలు పరుస్తున్న ందున ప్రతి ఒక్కరు ప్రజాసంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వ ృద్ధులు వృద్ధా ప్య వికలాంగుల ఒంటరి మహిళలపెన్షన్లు అర్హులందరికీ అందించే విధంగా చర్యలు చూసుకుంటామన్నారు తెలంగాణ శాసనసభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అందించే విదంగా చర్యలు చూసుకుంటా మన్నారు అభివ ృద్ధి పనులను ద ృష్టిలో ఉంచుకొని అధికార పార్టీ అయినా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు

# ప్రజా సేవకుడిగా నా గెలుపు ఖాయం

**నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్**

**యాచారం, డిసెంబర్ 13(జనం సాక్షి)**

ప్రజా సేవకుడిగా నందివనపర్తి గ్రామానికి అందిస్తున్న సేవలే తన గెలుపునకు సహకరిస్తాయని, పార్టీలక తీతంగా జనం మద్దతు తెలుపుతున్నారని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవీందర్ అన్నారు.మద్దతు గా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కూర్మ మంగమ్మ హాజరై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.రవీందర్ అనే వ్యక్తి పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సేవకై సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాన్ని సర్పంచ్ గా పోటీలో ఉన్నందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ గెలిపించేందుకు పూర్తి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బ్యాట్ గుర్తుకే ఓటు వేసి సర్పంచ్ గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేస్తానన్నారు. శనివారం



నందివనపర్తి ఇంటింటి ప్రచారంలో భాగంగా కొత్త కురుమ మంగమ్మ ముమ్మరం చేశారు. సర్పంచ్గా గెలిస్తే ఎమ్మెల్యే రంగారె డ్డి, కాంగ్రెస్ సహకారంతో గ్రామాన్ని అభి వ ృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

**చక్రంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీన్నే పల్లి బాల్ రాజ్ గౌడ్**



**మోమిన్ పేటఆగస్టు 13 ( జనం సాక్షి)** ప్రభుత్వ అధికారుల ప్రజాప్రతినిధులు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరిచి చక్రం పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీన్నేపల్లి బాలరాజు గౌడ్ పేర్కొన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి బాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరుస్తానని ఆయన తెలిపారు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి నన్ను సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు చక్రం పల్లి గ్రామంలో వాడ వాడలలో సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు పాఠశాల అదండపు గదులు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణము వ ృద్ధులు వికలాంగుల వితంతువుల పెన్షన్లు ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె సూచించారు

## ఉప్పల్ బిఆరెస్‌కు బిగ్ షాక్

**ఉప్పల్ డిసెంబర్ 13 (జనం సాక్షి ):** ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్‌నూర్ భాషాదూదేకుల సంఘం నేతలు కాంగ్రెస్ లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి. పార్టీలో చేరిన వారిలో అల్లాభాషా, జానయ్య, నా యప్ప రసూల్, రామ్ రెడ్డి, నడిపి రోశ య్య, కాసింవల్లి, నాగూర్ భాషా, పీరంభి, శిరయ్య, సిద్ధయ్య, నడిపి సిద్దయ్య, ఉస్సని, చిన్న మౌలయ్య, రోశయ్య, నాయబ్ రసూల్, పెద్ద సిద్దయ్య, చింతలయ్య, కాసిం, సిద్దయ్య, పెద్ద పీరయ్య, మల్లికార్జున్, చిన్న పీరయ్య,పకీరయ్య, భవాని,రాజు,శ్రీనివాసులు,పాల్గొన్నారు.

# గుడిసెకు పట్టం..

**నాడు వార్డ్ మెంబర్ నేడు సర్పంచ్ తింసాన్ పల్లి సర్పంచ్‌గా చంద్రకళ**

**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



పెద్దేముల్ మండలం జనం సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ భార్య గుడిసె చంద్రకళకు ప్రజలు పట్టం కట్టారు. మొదటి విడత గ్రామపంచా యతీ ఎన్నికల్లో తింసంపల్లి సర్పంచ్ గా గెల్పొందారు. సమీప అభ్యర్థి పై 90 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తిం సాన్ పల్లి గ్రామ మొదటి సర్పంచ్ గా నిలిచారు. గతంలో ఈ గ్రామం గోపాల్ పూర్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామం గా ఉంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయడంతో ఈ గ్రామం పంచాయితీ అయింది. గోపాల్ పూర్ గ్రామ పంచాయతీలో రెండు పర్యాయాలు సర్పంచ్ అభ్యర్థి గుడిసె చంద్రకళ వార్డు మెంబర్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీ తింసాన్ పల్లి సర్పంచిగా గుడిసె చంద్రకళ ఎన్నికయ్యారు. ప్రజలు తనపై ఉన్న నమ్మకంతో సర్పంచిగా ఎన్నుకున్నారని వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవలు అందిస్తానని సర్పంచ్ చంద్రకళ తెలియజేశారు. జనం సాక్షి మండల రిపోర్టర్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కారణంగా ఆయన భార్య గుడిసె చంద్రకళకు ప్రజలు పట్టం కట్టారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట్, డిసెంబర్ 13 ( జనం సాక్షి ) :** మండల కేంద్రానికి చెందిన గూడ లింగమయ్యె మ ృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ.5 వేలు, కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ 5 వేలు, తలసాని పవన్ కుమార్ రెడ్డి రూ.3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మ ృతుని కుటుంబ సభ్యులకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**తులే కలాన్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సత్తు హేమలత వెంకట్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి)**

తులే కలాన్ గ్రామ అభివ ృద్ధికి తాను నిరంతరం క ృషి చేస్తానని కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సత్తు హేమలత వెంకట్ రెడ్డి అన్నారు. గ్రామ ప్రజలంతా తనను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, యువతకు ప్లే గ్రౌండ్ వంటి అభివ ృద్ధి పనులు చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలంతా ఆలోచించి మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తు పై వేసి గెలిపించాలని విన్నవించారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా క ృషి చేస్తానని అన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

**కేసారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుజ్జరిస్వప్న**



**మోమిన్ పేటఆగస్టు 13 (జనంసాక్షి) :** ప్రభుత్వ అధికారుల ప్రజాప్రతినిధులు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరిచి కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుజ్జరి స్వప్న పేర్కొన్నారు శనివారం ఆమె మాట్లాడు తూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు కేసారం గ్రామంలో వాడ వాడలలో సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు పాఠశాల అదండపు గదులు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణము వ ృద్ధులు వికలాంగుల వితంతువుల పెన్షన్లు ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె సూచించారు

## అందని పశు వైద్యం.. వైద్యాధికారిణి నియమించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య**



**బొంరాస్ పేట, దుద్యాల డిసెంబర్ 13( జనం సాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాలలో పశు వైద్యాధికారి లేకపోవడంతో పశు వైద్యం కోసం వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సమస్యను గమనించి ప్రభుత్వం తక్షణమే వైద్యాధికారిణి,కాంపౌండర్ ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాములు, సాయికుమార్, అంజిలయ్య, కరణ్ తదితరులు ఉన్నారు.

## కోడేం కిచెన్" ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.




**నిజాంపేట్ డిసెంబర్ 13( జనం సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని రాజీవ్ గాంధీ నగర్‌లో కోడేం శ్రీశైలం, ధరణి కుమార్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "కోడేం కిచెన్" మొదటి ఔట్లెట్‌ను శనివారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు వినూత్న రుచులను అందిస్తూ కోడేం కిచెన్ దినదినాభివ ృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, చంద్రగిరి సతీష్, డివిజన్ అధ్యక్షులు కాదరయ్య,నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, సలీం ఖాన్, మహేందర్, పూజారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల శ్రేయస్సు కోసం మంకీ క్యాప్‌ల పంపిణి

**తాండూరు డిసెంబర్ 13(జనంసాక్షి)**



తాండూర్ మున్సిపల్‌లో విదులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ తాండూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం క్యాపులను పంపిణీ చేశారు. చలికాలం ద ృశ్య కార్మికులు చల్లని చలిలో పనిచేయుచున్నందున ఆరోగ్య సమస్యలు రాకుండా ఈ యొక్క క్యాప్ లను పంపిణీ చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. శనివారం 90 మంది కార్మికులకు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సాయంతో పాటు ఉచిత కంటి ఆపరేషన్లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు అధ్యక్షులు శరణు బసప్ప తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, ఓం ప్రకాష్ సోమాని, బసనప్ప, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జవాన్లు శ్రీనివాస్, సుభాష్ తదితరులున్నారు.